ఊపిరి హాస్పిటల్స్

UPIRI Hospitals

www.UpiriHospitals.com # 9494116108


Dr. Raghu Ram U
MBBS, MD, FICM
Pulmonologist & Intensivist
Regd.No. 78838
ఊపిరితిత్తులు & ఐసియు వైద్య నిపుణులు


కరోనా వైద్యం లో మీ సందేహాలు - భయాలు నివృత్తి కోసం - ఆహారం - పరీక్షలు - పూర్తి వివరాల కోసం :- @ www.CoronaWar2.com

Follow @ FB.com/DrRaghuRamU యూ ట్యూబ్ ఛానల్ YouTube.Com/DrRaghuRamU లో చూడండి.

Dr రఘు రామ్ ఉప్పలపాటి కరోనా 1 లో 2300 పైగా ఇన్ పేషెంట్స్ కి వైద్యం చేసి - ఏ మందులు ఎలా పనిచేస్తున్నాయో అందరికీ " ప్రోటోకాల్" ద్వారా చెప్పిన ,రెండో వేవ్ వస్తది - ఇలా ఉండబోతాది అని 3 నెలల ముందు నుంచి చెబుతూ వస్తున్న వైద్యులు.

# అసలు కరోనా లక్షణాలు రావంగానే - మీకు ఒక వారం - పదిరోజుల ముందు ,ఒక రోజు ఏమన్నా కొద్దిగా జ్వరమో ,ఒళ్ళునొప్పులో ,బాగా తలనొప్పో వచ్చిందేమో గుర్తు తెచ్చుకోండి . ఒక వేళ అలా జరిగితే - CBP CRP బ్లడ్ టెస్ట్ , X -రే చేయించుకొని జాగ్రత్త పడండి . లేదు అనిపిస్తే - కంగారు పడకుండా క్రింద మందులు మొదలు పెట్టండి . పల్స్ఆక్సీ మీటర్ తప్పకుండా కొనుక్కొని చూసుకుంటూ ఉండండి .

కరోనా లక్షణాలు :

1) కేవలం జలుబు ( లేదా ) రొంప ( లేదా ) గొంతు నొప్పి ( లేదా ) పొడి దగ్గు మాత్రమే రావచ్చు . జ్వరం రావాలి అని లేదు .

2) కేవలం ఒక్క రోజు జ్వరం ( లేదా ) కొద్దిగా వొళ్ళు నొప్పులు లా ( లేదా ) తల నొప్పిలా రావచ్చు . లక్షణాలు ఆగిపోయాయి కదా ఇంకా మందులు ఎందుకు అనుకోకూడదు - పైకి తెలియకుండా , చాలా మందిలో ఈ వైరస్ ఊపిరితిత్తుల్ని పాడుచేస్తుంది . ఒక 40 % చెడి ఆయాసం మొదలయ్యాయి వరకూ చాలా మందికి తెలియట్లా .

3) అందరికీ వాసనా ( లేదా ) రుచి పోదు - 100 మందికి కరోనా వస్తే వాళ్ళలో 10 -15 మందికే అలా అవ్వచ్చు . ఈ మధ్య కళ్ళకలక లా... బాగా విరోచనాల్లా కూడా లక్షణాలు వస్తున్నాయి .

4) RT PCR / ముక్కు కరోనా పరీక్ష లో కరోనా లేదు అని వచ్చినా - లక్షణాలు వస్తే - ఈ సమయంలో కరోనా అనుకొని మందులు వాడాలి . 100 కరోనా పేషెంట్స్ లో అది కేవలం 60- 70 % మందినే గుర్తిస్తది . తక్కిన వారికి తప్పుగా ఏమి లేదు అని వస్తది .

5) టైఫాయిడ్ అని మందులు వాడి చాలా మంది కరోనా ఉధృతి అయ్యి చనిపోతున్నారు. కరోనా వచ్చిన వారిలో లో చాలా మందికి టైఫోయిడ్ ఉన్నట్టు వస్తోంది.

## లక్షణాలు వచ్చిన మొదటి 5 రోజులు :

1) **Syrup BROMHEXINE 5 Ml / ANY SYRUP that has BROMHEXINE** - రోజుకు మూడు - నాలుగు సార్లు . 15 రోజులు

2) **Tab IVERMECTIN 12 Mg** - కాళీ కడుపున ( ఏ సమయంలో అయినా ), రోజుకు ఒక టాబ్లెట్ మొదటి -5 రోజులు .

3) **Tab VITAMIN D 60,000 IU** - రోజు విడిచి రోజు మొత్తం -5 మాత్రలు పదో రోజు వరుకు వాడండి .

4) **Tab LEVECEZ 5 Mg** - రాత్రి నిద్ర పోయే ముందు . 15 రోజులు .

5) **Tab DOXYCYCLINE 100 Mg Tablet** - ఉదయం - రాత్రి : ఆహారం తర్వాత . 7 రోజులు .

6) **Tab OSALTAMIVIR 75 Mg** – ఉదయం - రాత్రి : ఆహారం తర్వాత . 5 – 7 రోజులు .

7) **Tab N ACETYL CYSTINE 600** – 11 Am – 5 PM . ( **Tab.NAC FIL 1.2** - అర మాత్ర రెండు సార్లు వాడొచ్చు )- 15 రోజులు

# XXXX విటమిన్ సి )C ) ( VITAMIN C ) మాత్రలు కరోనా వచ్చినాక వద్దు . నిమ్మ జాతి పళ్ళు కూడా నిషిద్ధం .

# ఇక బలం మాత్రలు ( B COMPLEX ) జింక్ - ( ZINC 50 )మాత్రలు వాడుకోవచ్చు . **Tab FOURTS B** లో రెండూ కలిపి ఉంటాయి .

# పెద్ద వయసు వారైతే – **T MAGNISIUM 300** Mg మాత్రలు కూడా వాడొచ్చు .

# ఇన్ని మందులకు గ్యాస్ట్రిక్ ఇబ్బంది రాకుండా **Cap. OMEZ 20 Mg** ( ఉదయం పరగడుపున ) .

# జ్వరం వస్తేనే ) పారాసెటమోల్ -**Tab PARACETMOL 650** ) వాడండి .

## 6 - 7 వ రోజు నుంచీ :

8) **Tab GOUTNIL 0.5 Mg ( Colchicine )** - ఉదయం - రాత్రి : ఆహారం తర్వాత . 10 రోజులు

---

9) **Tab OROKINASE** ( లేదా ) **T ECOSPRIN AV 150/20**

లావుగా ఉన్నా - బి.పి , షుగర్ , గుండె జబ్బులు , రక్తం గడ్డ కట్టే వేరే ఇతర జబ్బులు ఉన్నా - పై మాత్రల బదులు :

**Tab APIXABAN 5 Mg ( T APIGAT 5 Mg )** అర మాత్ర రెండు పూటలా మొదటినుంచి ఒక 2 వారాలు . ఆ తర్వాత అర మాత్ర మరో నెల వాడండి . అయితే - అప్పటికే వాడే - ANTI PLATELET ( CLOPIDOGREL ) కల మాత్రలు ఆపాలి .

## లావుగా ఉన్న వాళ్ళు అదనంగా వాడాల్సిన మాత్ర :

10) **Tab FINOFIBRATE 145 Mg** - రాత్రి నిద్ర పోయే ముందు . 15 రోజులు . మొదటినుంచి

“ అవసరమైతేనే” రెండవ వారంలో ... - వాడవలసిన మాత్ర :

11)Tab METHYLPREDNISOLONE 16 Mg ( లేదా ) Tab DEXAMETHASONE 4 Mg .

**6 వ రోజు కూడా జ్వరం వస్తుంటే :**

CBP CRP రక్త పరీక్ష చేయించండి . CRP కనుక బాగా పెరిగితే - ఒక సారి X RAY ( X - రే ) లేదా - ఆ తర్వాత అవసరమైతే CT SCAN ( సి టీ స్కాన్) చేయించండి . అలానే లివర్ ఫంక్షన్ (LFT ), రాండమ్ రక్త షుగర్ ( RBS ) రక్త పరీక్షలు చేయించవచ్చు. అందులో లివర్ ఎంజైమ్స్ పెరుగుడల ( కొద్దిగా ఎక్కువ మందిలోనే చూస్తాం ) , షుగరు లెవెల్స్ ఎక్కువ ఉంటే , అలానే CBP లో లింఫోసైట్స్ ( LYMPHOCYTES ) తక్కువ ఉండటం , లేదా న్యూట్రోఫిల్స్ ( NEUTROPHILS ) ఎక్కువ ఉండటం జరిగితే - కొద్దిగా జాగ్రత్తగా ఉండాలని అర్ధం . అప్పుడు D DIMER ( డీ డైమర్ ) , అలానే IL 6 రక్త పరీక్షలు ముందు జాగ్రత్తగా చేయించి , డాక్టర్ ని సంప్రదించాలి .

- CRP కనుక కేవలం రెట్టింపు వరుకు మాత్రమే పెరిగితే - GOUTNIL మాత్ర సరిపోతుంది .
- ఆ తర్వాత కూడా జ్వరం తగ్గకుండానో ...లేదా .... కొత్తగా 7 వ రోజు తర్వాత మళ్ళీ జ్వరం వస్తేనో - పైన చెప్పిన విధంగా పరీక్షలు చేయించాలి .

**CT SCAN లో VIRAL PNEMONIA ( నిమోనియా ) లాగా ఉంటే** - ముందు జాగ్రత్తగా హాస్పిటల్ లో జాయిన్ అయితే మంచిది . ఆక్సిజన్ స్థాయి తగ్గితే మాత్రం వెంటనే హాస్పిటల్ లో జాయిన్ అవ్వండి .

- లేదు - ఆక్సిజన్ని స్థాయి బాగానే ఉంటే , మీరు హాస్పిటల్ లో జాయిన్ అవ్వలేని స్థితి ఉంటే - కచ్చితంగా ప్రతిరోజు వైద్యుని పర్యవేక్షణలో జాగ్రత్తగా ఉండాలి . నిమోనియా లో METHYLPRED వాడకపోవడం మంచిది కాదు . అధిక మోతాదు అస్సలు వాడకూడదు . CRP ఎక్కువ ఉంటే - కొద్దిగా 4 MG DEXAMETHSONE టాబ్లెట్ వాడుకుని ప్రతి రోజు CRP చూసుకొని - తగ్గితే , 3-4 రోజుల్లో ఆపెయ్యవచ్చు . అలానే Tab CEFUROXIME CV 500 ( Tab CETIL CV 500 ) అనే యాంటీ బయోటిక్ రెండు పూటలా ఆహారం తర్వాత మొదలు పెట్టండి . మొదటి వారం వాడిన Tab OSALTAMIVIR 75 MG మరో 5 రోజులు వాడవచ్చు.

# ఆయుర్వేదం లో అశ్వగంధ మాత్రలు రోజుకు రెండు వాడండి . గుడుచ్యాది మాత్రలు అని దొరుకుతాయి , అవి కూడా రెండు మాత్రలు వాడండి (లేదా) తిప్పతీగ కాషాయం తాగండి . ఆకలి వేస్తే తినండి . మోషన్స్ అవుతుంటే - నీళ్లు ఎక్కువ తాగండి కానీ - మోషన్స్ ఆగటానికి మాత్రలు వెయ్యొద్దు . బిల్వ గుళిక - సుదర్శన చూర్ణం కూడా వాడొచ్చు .

**CT SCAN లో VIRAL PNEMONITIS / GROUND GLASS OPACITIES అని ఇస్తే -**

- Tab . METHYPRED మొదలుపెట్టొచ్చు . ఆక్సిజన్ లెవెల్స్ పడక పోతే - 16 MG METHYLPRED మాత్ర రోజుకు రెండు : ఉదయం - రాత్రి ఆహారం తర్వాతగా మొదలు పెట్టి - CRP చూసుకుంటూ , పెరుగుతుంటే - 2 పూటలా , రెండేసి మాత్రల చొప్పున 3-4 రోజులు వాడి , తర్వాత 4 రోజులు సగం డోసుకు తగ్గించి ఆపెయ్యండి .

గమనిక : కొన్ని సార్లు స్కాన్ రిపోర్ట్స్ తప్పు వస్తున్నాయి . మీ డాక్టర్ గారికి ఫిలిం చూపించి - నిమోనియా నా లేక నిమోనిటీస్ ఆ (లేక ) రెండూ కలిసి ఉన్నాయా అని జాగ్రత్తగా గమనించమనండి .

**సైటోకిన్ స్టార్మ్ ప్రమాద హెచ్చరిక : 8 - 11 వ రోజుల్లో ఎక్కువగా రావచ్చు .** కానీ రెండో వారం మొత్తం కూడా జాగ్రత్తగా ఉంది , ఈ లక్షణాలు గమనించుకోవాలి :

ఆక్సిజన్ స్థాయి పడిపోయే ముందుగా శరీరం మనకు ఇచ్చే హెచ్చరికల్ని - గమనించి , వెంటనే వైద్యుల సహాయం తీసుకోవాలి .

1 ) ఆకలి బాగా తగ్గిపోవటం .

2 ) భయంగా / దడగా - చికాకుగా అనిపించడం .

3 ) కొన్ని రోజుల తర్వాత మళ్ళీ జ్వరం రావడం (లేదా) వారం తర్వాతా జ్వరం రావడం.

4 ) విరోచనాలు అయ్యి - ఆ తరువాత తేలిక కాకుండా ఆయాసం మొదలవ్వడం .

5 ) నీరసం / బాగా ఒళ్లునొప్పులు .

వైద్యుల కోసం సైటోకిన్ స్టార్మ్ పూర్తి చికిత్స విధానం – www.CoronaWar2.com వెబ్సైటు లో పొందుపరిచాం .

- ఈ క్లినికల్ లక్షణాలకి తోడు , CRP , IL 6 మరియు ఇతర INFLAMATORY MARKERS రక్త పరీక్షల ద్వారా నిర్ధారించ వచ్చు .
- ముఖ్య గమనిక / హెచ్చరిక : ఆక్సిజన్ స్థాయి పడిపోవంగానే - స్టార్మ్ వాళ్ళ అనుకోకుండా ... ఊపిరి తిత్తుల్లో నిమోనియా ఉందా అని చూసి , బేరీజు వేసుకొని మాత్రమే - స్టార్మ్ ట్రీట్మెంట్ తీసుకోవాలి .

## ఆహారం :

# ఎన్ని లీటర్ల నీళ్లు తాగగలిగితే - అన్ని త్రాగండి .

# తేలికగా అరిగే ఆహారం తీసుకోండి . గ్లూకోస్ అధికంగా ఉండే ఆహారం తక్కువ తీసుకోండి . పాలు , పాల పదార్థాలు తగ్గించండి / ఆపండి . వెజిటేరియన్ ఆహారం మంచిది . చికెన్ మటన్ అస్సలు వద్దు . పండి మాంసం , సముద్రపు చేపా అయితే తినొచ్చు . చికెన్ సూప్ మాత్రం పర్వాలే . నిమ్మ జాతి పళ్ళు అస్సలు వద్దు . ఆపిల్స్ , దానిమ్మ , పైన్ ఆపిల్ ,పుచ్చకాయ తినొచ్చు . పాల కూర , క్యారెట్ జ్యూస్ తాగండి . దుంప కూరలు - పేపుళ్ళు , చింతపండు పులుసులు వద్దు . గోధుమ రవ్వ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి .

# మొదటి రోజు నుంచి ఎంత తినగలిగితే అంత మెంతులు తినండి - అది చాలా ముఖ్యం . అవిసె గింజలు తినండి . కొన్ని నానపెట్టిన బాదం - వాల్నట్స్ తినొచ్చు .

# రెండో వారంలో ఆకలి తగ్గితే - బలవంతంగా తినొద్దు . చద్ది తోడుపెట్టి ఉల్లి పైపొరలతో తింటే మంచిది . CRP ఎమన్నా పెరుగుతుందో చూసుకొని జాగ్రత్త పడండి . రోజుకు 5 గ్రాముల కలోంజీ తేనెలో కలుపుకొని తాగండి . వేప - నేలవేము కాషాయాలు తాగొచ్చు.

# CBP లో లింఫోసైట్స్ తగ్గితే - కొన్ని వెల్లుల్లి రెమ్మలు , దవడ లో ఒక గంట ఉంచుకొని మెల్లగా నమిలి మింగండి .

# CT SCAN లో నిమోనైటిస్ ఉన్నప్పుడు , INFLAMMATION తగ్గించే ఆహారమే తీసుకోవాలి . అసలు 12 గంటల ఉపవాసం వున్నా మంచిదే

# ధనియాల పొడి - శొంఠి పొడితో చేసుకొనే మెడికేటెడ్ వాటర్ త్రాగుతూ ఉండండి . ఎలా చేసుకోవాలో , వీడియో లో చూడండి .

## జాగ్రత్త ..... ధైర్యంగా ఉండండి ......

ఈ మందులు వాడుకుంటే - చాలా వరుకు ప్రాణాల మీదకు రాదు .....

భయం లేకుండా , ప్రశాంతంగా ఉండాలి . కుదిరితే - యోగ , ప్రాణాయామ చేసుకొండి . ఆహ్లాదంగా ఉండేలా చూసుకొండి .

ఏదో నేనో ఇంగ్లీష్ డాక్టర్ని అన్న అహం పక్కన పెట్టి ,
నా పేషెంట్స్ ని రక్షించటానికి వున్నా అన్ని అవకాశాలు వెతికి - ఈ రకంగా ఒక ఇంటిగ్రేటెడ్ ట్రీట్మెంట్ ఇచ్చా కనుకే , నేను 1st వేవ్ లో చీఫ్ ఊపిరి తిత్తుల డాక్టర్ & ఇన్ ఛార్జ్ గా పనిచేసిన చోట , 1891 పేషెంట్స్ ఆరోగ్య శ్రీ లో జాయిన్ అయితే , 16 మంది తప్ప అందరూ పూర్తిగా రికవర్ అయ్యారు . అది , దేశం లోకే అత్యంత మెరుగైన ఫలితం , జిల్లా మరణాల శాతం కన్నా - ఒక హాస్పిటల్ లో మరణాల శాతం తక్కువ ఎక్కడా నమోదు కాలేదు .

ఇలాంటి జబ్బులు మన పెద్దవాళ్ళు ఎన్నో చూసారు . వీటి నుంచి సమాజాన్ని కాపాడటానికి ఎన్నో నియమాలు కూడా మతాచారాల్లో కలిపారు. ఆధునిక వైద్యానికి - భారతీయ ప్రాచీన విధానాలు జోడిస్తే మంచి ఫలితం చూస్తాం ......

మీకు ఇంకా విపులంగా అర్థం అయ్యేలా వీడియోస్ చేస్తున్నా ,
ఇందులో ఉన్న ఏ మందు ఎందుకు వాడాలి - దానికి సంబంధించి సైంటిఫిక్ వివరణ కూడా ఇస్తా .
అలానే - మీ చాలా సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు .

# విద్యాధికులకి / హెల్త్ కేర్ వర్కర్స్ కి / వైద్య విద్యార్థులకి బేసిక్ కరోనా ట్రీట్మెంట్ అర్థం చేసుకోవటానికి సరిపడా ఒక కోర్స్ కూడా డిజైన్ చేస్తున్నాం . మీరు రిజిస్టర్ చేసుకోవచ్చు .

మీరు కోలుకున్నాక **www.facebook.com/DrRaghuRamU** లో ...ఒక సందేశం పంపండి . 3rd వేవ్ రాకుండా మేము చేసే ప్రయత్నానికి - మద్దత్తు పలకండి - అదే నాకు ఫీజు .

మీ ...

**రఘు రామ్**